నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
19 బుధవారం, జూన్ 2024 పేజీలు: 08

# రైతు చల్లగా ఉంటేనే.. రాజ్యం సుభిక్షం..!!

## జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు



కడప, మేజర్‌న్యూస్ బ్యూరో: రైతు చల్లగా ఉంటేనే రాజ్యం సుభిక్షంగా ఉంటుందని.. విశ్వసించిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్నదాతకు అన్ని విధాలా వెన్నుదన్నుగా నిలిచాయని.. జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు పేర్కొన్నారు. మంగళవారం దేశ ప్రధాని నరేంద్రమోడీ వారణాసి బహిరంగ సభ నుండి పీఎం కిసాన్ సమ్మాన్ 17వ విడత నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసే కార్యక్రమాన్ని వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించారు.

4 లో

# డ్రైనేజీ వ్యవస్థను పటిష్ట పరచాలి

## కమీషనర్ జీఎస్ఎస్ ప్రవీణ్ చంద్



కడప కార్పొరేషన్, మేజర్ న్యూస్: నగరంలోని డ్రైనేజీ వ్యవస్థ ను పటిష్ట పరిచి రోడ్లపై వర్షపు నీరు నిల్వ కాకుండా చూడాలని నగర పాలక సంస్థ కమిషనర్ జి.సూర్య సాయి ప్రవీణ్ చంద్ అన్నారు. మంగళవారం మార్నింగ్ విజిట్‌లో భాగంగా వై జంక్షన్, అప్సర రోడ్, పుష్పగిరి స్కూల్ నందు కల్వర్ట్, గురుకుల విద్యాపీఠ్ స్కూల్‌లను శానిటేషన్ ఇంజనీరింగ్ విభాగ అధికారులతో కలసి పరిశీలించారు ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాత్రి నుండి కురిసిన వర్షం వలన రోడ్డుపై నీటి నిల్వలను క్లియర్ చేయు విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.అప్సర రోడ్డు మోర్ సూపర్ మార్కెట్ వద్ద నీరు నిలిచి ఉండడం గమనించిన కమిషనర్ డ్రైన్ లెవెల్స్ పరిశీలించాలని అదేవిధంగా డ్రైన్ నందు సిల్ట్ రిమూవ్ చేయు విధంగా చర్యలు చేపట్టాలని సూచించారుఅప్సర జంక్షన్ వద్ద ఉన్న వినాయ కుడి గుడి ప్రక్కన డ్రైన్ వెడల్పు చేసేందుకు ప్రణాళికలను సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు .సంజన సర్కిల్ నుండి పుష్పగిరి స్కూల్ వైపుగా వెళ్తున్న స్ట్రాంగ్ వాటర్ డ్రైన్ పరిశీలించి నీటి ప్రవాహం పెరిగేందుకు పైప్ కల్వర్ట్ వద్ద ట్రెంచ్ తీయించే విధంగా చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ విభాగ అధికారులను ఆదేశించారు. డిస్పోజల్ పాయింట్ వద్ద కల్వర్టు ఏర్పాటు కొరకు ప్రణాళికను వెంటనే సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ విభాగ అధికారులకు చెప్పారు. సంవత్సరానికి ఒకసారి స్ట్రాంమ్ వాటర్ డ్రైన్ కి సంబంధించి పూడికలు తీయించే విధంగా చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ విభాగ అధికారులను ఆదేశించారు. గురుకుల విద్యాపీఠ్ వద్ద ఉన్న ట్రాన్స్ఫార్మర్ వెంటనే షిఫ్ట్ చేయాలన్నారు

# ప్రభుత్వ శాఖలలో ... సేవలను విస్తృతం చేయాలి

## జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్



రాయచోటి, మేజర్‌న్యూస్: ప్రభుత్వ శాఖలలో ప్రజలకు అందించే రోజువారి సేవలను విస్తృతం చేయడంపై దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ శ్రీ యం. అభిషిక్త్ కిషోర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం రాయచోటి మినీ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి ఆర్డీఓలు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, మునిసిపల్ కమిషనర్లతో.. గ్రామ వార్డు సచివాలయ సేవలు, ఈ-సర్వీసెస్ పెండింగ్ పేమెంట్స్, ఎన్ఆర్ఈజీఎస్, త్రాగునీరు, జల్‌జీవన్ మిషన్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ, రెవెన్యూ సర్వీసులు, భూ సేకరణ, సివిల్ సప్లై తదితర అంశాలలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో ఎలాంటి పెద్ద సంఘటనలు జరగకుండా అందరూ కష్టపడి పని చేసి సాధారణ ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేశారు. ఇందుకు అందరిని అభినందిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికలకు సంబంధించి ఆయా నియోజకవర్గాలలో ఇంకా ఎక్కడైనా టిఏడిఏ, ఎన్నికలలో చేసిన పనులకు సంబంధించిన చెల్లింపులు పెండింగ్లో ఉంటే వాటన్నిటి బిల్లులు వెంటనే చెల్లించాలని సూచించారు. ఇందుకు అవసరమైన నిధులను ఇప్పటికే మంజూరు చేసి ఉన్నామని పేర్కొన్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి ఐదు ఫైల్స్ పై ప్రాధాన్యతగా సంతకాలు చేశారని, అలాగే సూపర్ సిక్స్ పథకాలు ప్రకటించారని వీటన్నిటిపై అందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ముఖ్యంగా జిల్లాలో గతంలో ఎక్కడైతే అన్నా క్యాంటీన్లు ఉన్నాయో వాటి పరిస్థితిపై ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్లు క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదిక సిద్ధం చేయాలని, వంద రోజుల లోపల పనులు చేపట్టాలని సూచించారు. పాఠశాలలు తెరిచారు. అవసరమైన వారికి సర్టిఫికెట్లు జారీ చేయాల్సి ఉంటుంది. గ్రామ వార్డు సచివాలయాల ద్వారా అమలు చేస్తున్న సేవలను పెండింగ్ ఉంచకుండా పరిష్కరించాలని సూచించారు. అలాగే హౌస్ హోల్డ్ మ్యాపింగ్ అంశంలో ఇప్పటివరకు ఎన్ని మ్యాపింగ్ చేశారు, ఇంకనూ చేయాల్సినవి ఎన్ని, పెండింగ్ ఉండడానికి గల కారణాలు తదితరాలను పరిశీలించి పరిష్కరించాలన్నారు. ఆధార్ సర్వీసులను

8లో

# ఉధృతంగా ప్రవహించిన మడువంక

## అత్యధికంగా 88.2 మి.మీవర్షపాతం



రాజుపాళెం, మేజర్‌న్యూస్: నైరుతి రుతుపవనాలు ద్రోణి ప్రభావంతో మంగళవారం తెల్లవారుజామున కురిసిన వర్షం మండలంలో 88.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది ఎక్కువగా మండల కేంద్రమైన రాజుపాళెంలో అత్యధిక వర్షపాతం కురిసింది. ఈ వర్షంతో రాజుపాళెం గ్రామం నుంచి ప్రొద్దుటూరు కు వెళ్లే దారిలో ఉన్న ఒడిపి వంక ఉధృతంగా ప్రవహించింది రోడ్డుపై నిర్మించిన కాజువే పై వర్షపు నీరు ప్రవహించింది మండలంలోని కొన్ని గ్రామాల్లో తక్కువ వర్షపాతం నమోదయింది రైతులు అనుకున్న దానికన్నా నైరుతి రుతుపవనాలు ద్రోణి ప్రభావంతో మంచి వర్షాలు కురుస్తున్నాయి అలాగే మండలంలోని పలు గ్రామాల సమీపంలో ఉన్న మడువంక ఉధృతంగా ప్రవహించింది. పైతట్టు ప్రాంతాలు నుంచి వచ్చిన వర్షపు నీరు మడువంకలో చేరింది. వెంగళాయపల్లె- రాజుపాళెం గ్రామాల మధ్య మడువంక పై నిర్మించిన కాజు వే పై వర్షపు నీరు ప్రవహించింది. ఇంకా ఎక్కువ ప్రవాహం ఉండి ఉంటే ప్రొద్దుటూరు పట్టణం నంద్యాల జిల్లాలోని ఆళ్లగడ్డ ప్రాంతాలకు వెళ్లే వాహనదారులకు ఇబ్బందిగా మారేది. ఈ వర్షంతో అక్కడక్కడ పొలాల్లో వర్షపు నీరు నిలిచి ఉంది గత ఏడాది ఈ ఏడాదికి గాను ప్రస్తుతం కురిసిన వర్షం అత్యధికమని చెప్పవచ్చు కొర్రపాడు గ్రామం వద్ద ఉన్న నల్లవాగులో వర్షపు నీరు చేరింది అలాగే నంద్యాల జిల్లాలోని ఆళ్లగడ్డ ప్రాంతంలో కురిసిన ఓ మోస్తరు వర్షానికి రాజోలి ఆనకట్ట నుండి కుందూ నదిలో 4,040 వేల క్యూసెక్కుల వర్షం నీరు ప్రవహిస్తున్నట్లు సంబంధిత ఇరిగేషన్ అధికారులు తెలిపారు.

## ఆగని అక్రమ మైనింగ్ రవాణా

వార్త 8 లో



# ప్రజా వ్యతిరేకతను ఈవిఎంలపై నెడుతున్న జగన్ అండ్ కో

## టిడిపి రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్.జే.వెంకటేష్




మదనపల్లె,మేజర్ న్యూస్ : తన అసమర్ధ పాలనతో వచ్చిన ప్రజా వ్యతిరేకతను ఈవిఎంలపైన రుద్దడం జగన్మోహన్ రెడ్డి అండ్ కోకే సాధ్యమైందని, చేతకాని పాపాల పాలనలో రుషికొండ ప్యాలెస్ కట్టి సొమ్ముతో ఉమ్మడి కడప జిల్లాలో అన్నమయ్య ప్రాజెక్టు పూర్తయ్యేదని టిడిపి రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్.జే.వెంకటేష్ విమర్శలు గుప్పించారు.మంగళవారం పట్టణంలో నిమ్మనపల్లి కూడలి,టిడిపి కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో నిమ్మనపల్లె పార్టీ అధ్యక్షుడు రమణ,నిమ్మనపల్లె తెలుగు యువత అధ్యక్షుడు చినబాబు, మాజీ మండల అధ్యక్షుడు శ్రీనివాసులు, కంచర్ల చింటూ, విజయ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు క్రిష్ణా, శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్.జే.వెంకటేష్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల కాలంలో జరిగిన పరిపాలనను పాపాల పాలనతో పోల్చారు. చేతకాని పాలనతో ప్రజలచేత చీకొట్టించుకొని ఈవిఎంలపైన రుద్దడం జగన్ బ్యాచ్ కే సాధ్యమని ఎద్దేవా చేశారు.30 ఏళ్ల అధికారం నాదే అంటూ కలలు కంటూ రుషికొండ నాశనం చేసి ప్యాలెస్ కట్టి,ఎవరిని అనుమతించలేదన్నారు.రుషికొండ ప్యాలెస్ ఎన్నికల కంటే ముందే ప్రజలు చూసి వుంటే వచ్చిన 11సీట్లు కూడా రావని ఘాటుగా విమర్శించారు.తన కుటుం బం కోసం ఖరీదైన ప్యాలెస్ నిర్మాణం చేసిన జగన్మోహన్ రెడ్డి, పేదలకు ఇళ్ళు కట్టించడానికి మాత్రమే ముందుకు రాలేదని విమర్శించారు. నాటి టిడిపి ప్రభుత్వంలో స్పీకరుగా వ్యవహరించిన కోడెల శివప్రసాదరావు ఆత్మహత్యకు కారణమైన జగన్ నేడు ప్రజల సొమ్ముతో ఫర్నిచర్ ఇంటికి వేసుకుని పెద్ద దొంగ అయ్యాడన్నారు. కోట్ల రూపాయల ఫర్నిచర్ సొంత అవసరాలకు వాడుకున్నా జగన్ ప్రజల డిమాండ్ చేసేలోగా స్వచ్ఛందంగా ప్రభుత్వానికి అప్పగించాలని డిమాండ్ చేశారు. మదనపల్లె అభివృద్ధి కోసం అధికారులతో సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే షాజహాన్ బాష రోడ్లకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. ముందుగా మదనపల్లె నుండి నిమ్మనపల్లె, రామసముద్రం వరకు డబుల్ రోడ్లు పూర్తి చేస్తామని ప్రకటించడం హర్షణీయమన్నారు.ఎమ్మెల్యే షాజహాన్‌బాష అభివృద్ధి కోసం ప్రాకులాడే వ్యక్తి అని అలాంటి వ్యక్తిని ఎమ్మెల్యేగా గెలిపించుకుని మదనపల్లె ప్రజలు మంచి నిర్ణయం తీసుకున్నారని వెల్లడించారు.

## ఎన్నికల నిధుల వినియోగంలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించాలి : డివైఎఫ్ఐ



జమ్మలమడుగు మేజర్ న్యూస్ మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ఎన్నికల విధులలో పాల్గొని సిబ్బంది ఖర్చులకు వివిధ రకాల ఖర్చులకు ఎన్నికల సంఘం జమ్మలమడుగుకు కోటి 50లక్షల రూపాయలు నిధులు కేటాయించిందని అయితే ఈ నిధుల ఖర్చులలో అవకతవకలు జరిగాయని వస్తున్న ఆరోపణలపై ఉన్నతాధికారులు విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ తెలిపారు. మంగళవారం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో శ్రీనివాసులుకి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ ఎన్నికల నిధులు దుర్వినియోగం జరిగిందని రెవెన్యూ కార్యాలయం క్రింది స్థాయి సిబ్బంది బహిరంగంగా చెబుతున్న సంభందిత అధికారులపై ఉన్నతాధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఎన్నికల నిధుల ఖర్చులపై మధ్యకాలంలో జమ్మలామడుగు తాహసిల్దార్ కరుణాకర్‌కి నోటీసులకు అధికారులు జారీ చేశారన్నారు. కిందిస్థాయి సిబ్బందిని మండలపై అధికారులు ఇష్టాను సారంగా చులకన భావంతో సిబ్బందిని మాట్లాడడం దారుణం అన్నారు. ఎన్నికల నిధులు ఖర్చులలో భారీ కుంభకోణం జరిగిందని అనుమానం వ్యక్తం అవుతుందన్నారు.జరిగిన భారీ కుంభకోణంలో నిజాలు నిష్పక్షపాతంగా జరగా లంటే జిల్లా కలెక్టర్ గారు జోక్యం చేసుకోవాలని సమగ్ర విచారణ జరిపి బాధ్యులు మండల రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని క్రింది స్థాయి ఉద్యోగులను చులకన భావంతో చూస్తూ అసభ్య పదజాలంతో మాట్లాడే డిప్యూటీ మండల రెవెన్యూ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నామని అన్నారు. కార్యక్రమంలో నాయకులు సూరి కృష్ణారెడ్డి సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## రామసముద్రంలో ఓ మోస్తారు వర్షం

రామసముద్రం మేజర్ న్యూస్: రామసముద్రం మండలంలో గత మూడు రోజులుగా రుతుపవనాలు ప్రభావంతో విస్తారంగా వర్షాలు కుడుస్తున్నాయి. టమోటా ధరలు ఉండడంతో టమోటా రైతులు ఆందోళన చెందుతున్నారు. పాడి రైతులు మాత్రం వర్షాలు బాగా పడుతుండడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మూగజీవాలకి గడ్డి బాగా దొరుకుతుందని ఆవులు గొర్రెలు మేకలు గేదెలకు మేత బాగా దొరుకుతుందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఉష్ణోగ్రతలు కూడా పూర్తిగా తగ్గుముఖం పట్టడంతో ప్రజలు కాస్త ఉపశమనం పొందుతున్నారు. వర్షాలు ఇంకా బాగా పడితే కుంటలు చెరువులు నిండి బోరుబావిలో నీరు పుష్కలంగా వస్తే వరి పంటలకు బాగుంటుందని రైతుల ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తున్న ప్రధాని మోడీ

### బీజేపీ నాయకులు ఓసూరి కిరణ్ కుమార్,పచ్చిపాల వసంత కుమార్



మదనపల్లె,మేజర్ న్యూస్ : ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి నిధులను కేంద్ర ప్రభుత్వం మంగళవారం విడుదల చేసింది.ఇందులో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ రైతుల కోసం చేసిన ప్రసంగం ప్రత్యక్ష ప్రసారాన్ని రాజంపేట పార్లమెంట్ మదనపల్లి నియోజకవర్గం, అంకిశెట్టిపల్లి గ్రామపంచాయతీ, రైతు భరోసా కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ ఓసూరి కిరణ్‌కుమార్, బిజెపి పార్టీ మండల అధ్యక్షులు పచ్చిపాల వసంత కుమార్, అగ్రికల్చర్ అధికారి హిమబిందు,రైతులు రెడ్డప్ప తదితరులతో కలిసి వీక్షించారు.సందర్భంగా కిరణ్ కుమార్,వసంత కుమార్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ మొట్టమొదటిగా రైతుకు సాయంగా ప్రారంభించిన కిసాన్ సంబంధించిన కార్యక్రమం నిరాటంకంగా కొనసాగటం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ రైతుల కోసం అత్యధిక నిధులు కేటాయించడం ఆనందంగా ఉందన్నారు. భారతీయ జనతా పార్టీ పట్ల ఆంధ్రప్రదేశ్ ఓటర్లు చూపించిన అభిమానానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ రాబోయే రోజుల్లో రైతు సాయం ఏపీలోని ఎన్డీఏ కూటమి పెంచుతున్న విషయాన్ని వారు రైతులకు గుర్తుచేశారు.అలాగే ప్రాజెక్టులకు మరియు రైతు దిగుబడులు గిట్టుబాటు ధరలతో అమ్ముకోవడానికి కావలసిన వసతులు కల్పించడానికి కృషి చేస్తామని వారు తెలియజేశారు.

## హెూంమంత్రికి శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ రాజశేఖర్

బద్వేలు మేజర్ న్యూస్: రాష్ట్ర హెూమ్ శాఖా మాత్యులు వంగల పూడి అనితని విజయవాడలో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన డాక్టర్ ఓబుళాపురం రాజశేఖర్. దళిత మహిళకు హెూం శాఖ ఇవ్వడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దళితులకు న్యాయం చేశారని తెలిపారు.రాష్ట్ర ప్రజలకు సమన్యాయం చేస్తూ ప్రజా పరిరక్షణ చేయాలని అభినందనలు తెలియచేశారు. డైనమిక్ మహిళగా ఆ పదవికి అనిత వన్నె తెస్తారని ఆకాంక్షించారు.



## ప్రధానోపాధ్యాయులకు ఫిజియోథెరపీపై శిక్షణ



యర్రగుంట్ల మేజర్ న్యూస్ మండల పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులందరికీ ఫిజియోథెరపిపై ఒక్క రోజు శిక్షణా కార్యక్రమాన్ని మంగళవారం స్థానిక మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నిజాం హాస్పిటల్ హైదరాబాద్ నుండి డాక్టర్ సంతోష్ కుమార్ విచ్చేసి ప్రధానోపాధ్యాయులకు ఫిజియోథెరపీపై శిక్షణ అందించారు. ఈ శిక్షణలో భాగంగా ప్రస్తుత సమా జంలో మనుషుల జీవితాలల్లో ఒత్తిడి ఫిజియోథెరపీ చేయడం చాలావరకు ఒత్తిడికి గురికాకుండా ఇంకా ఉపయోగపడుతుందన్నారు. డాక్టర్లు తమ వెంట తీసుకువచ్చిన సామాగ్రీలతో డెమో నిర్వహించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి శివప్రసాద్ మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులందరూ ఈ కార్యక్రమంలో నేర్చుకున్న అంశాలను పాఠశాలల స్థాయిలో తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహించి, వాటిపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్య క్రమంలో మండల విద్యాశాఖ అధికారులు వెంకటేశ్వర్లు, ఐఈఆర్ పి.రవి కుమార్, ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ సతీష్, మండల విద్యాశాఖ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## వర్షానికి ఇళ్లల్లోకి చేరిన నీరు



చెన్నూరు మేజర్ న్యూస్ : ఉరుములు,మెరుపులతో కూడిన భారీ వర్షం చెన్నూరు మండలంలో సోమవారం రాత్రి కురిసింది.కుండపోత వర్షంతో మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలోనూ వర్షపునీరు పరవళ్ళు తొక్కింది. మండలంలోని శివాలపల్లి హరిజనవాడలో డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేక పోవడంతో వర్షపు నీరు ఇళ్లలోకి చేరడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ డ్రైనేజి వ్యవస్థ సక్రమంగా లేకపోవటం వలన,బారీ వర్షం వచ్చేప్పుడు ఉన్న డ్రైనేజి పాడైపోవటం వలన వర్షం వచ్చిన ప్రతిసారి వర్షపు నీరు ద్వారా డ్రైనేజీ కలుషిత నీరు ఇళ్లలోకి చేరుతున్నాయని వాపోతున్నారు.ఈ నీరు వలన అంటువ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.మండల అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి మా సమస్య పరిస్కారం కొరకు కృషి చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## డాక్టర్ పవన్ కుమార్ రెడ్డికి పితృవియోగం

మదనపల్లె,మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా,మదనపల్లె పట్టణంలోని ప్రసిద్ధిగాంచిన శాంతారాం ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ టి.పవన్ కుమార్ రెడ్డి తండ్రి రామిరెడ్డి మంగళవారం మృతి చెందారు.సమాచారం తెలుసుకున్న తంబళ్లపల్లి మల్లయ్య కొండ మాజీ చైర్మన్ కనుగొండ మద్దిరెడ్డి,కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం డాక్టర్ పవన్ కుమార్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని వారు ఆకాంక్షించారు.శాంతారాం ఆసుపత్రికి ప్రజలలో మంచి గుర్తింపు ఉందన్నారు.గ్రామీణ,పట్టణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ డాక్టర్ పవన్ కుమార్ రెడ్డి ప్రసిద్ధిగాంచారన్నారు.వయసు రీత్యా ఆయన తండ్రి మృతి చెందడం బాధాకరమన్నారు.

# రాజుపాలెం సందర్శించిన నేషనల్ క్వాలిటీ అసెస్మెంట్ టీం



బద్వేలు రూరల్ మేజర్ న్యూస్: మంగళవారం బద్వేలు మండలం తొట్టి గారిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని రాజుపాలెం విలేజి హెల్త్ క్లినిక్ సందర్శించి, పరిసరాల,పరిశుద్ధ, మాతా శిశు సంరక్షణ, వ్యాధి నిరోధక టీకాలపై,విలేజ్ హెల్త్ క్లినిక్ నందు మెయింటెనెన్స్, మందులు మరియు సేవలు జాతీయ క్వాలిటీ అసెస్మెంట్ టీం డాక్టర్ ప్రేమాన్శు పాండ్య డాక్టర్ సిద్దహార్థ శుక్ల పర్యవేక్షించడమైనది,ఈ కార్యక్రమంలో డాక్టర్ జె.వినయ్ కుమార్, క్వాలిటీ కంట్రోల్ సభ్యులు సరళ దేవి, బి.వెంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్, కె.వెంకటమ్మ హెల్త్ సపర్వైసోర్, హెల్త్ అసిస్టెంట్జ జనార్దన్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్, ప్రభవతి, శుభలేఖ, రాధ, సుష్మత, హరీషత, వీణా, భవని, శిరీష ఏ.ఎన్.యం, వాణిశ్రీ, ఆశలు, సిబ్బంది పాల్గొగొన్నారు.

# గుంతలమయమైన రోడ్లతో ప్రజల అవస్థలు



తొండూరు. మేజర్ న్యూస్: తొండూరు మండలంలోని పలు గ్రామాల్లో రహదారులు అధ్వానంగా మారాయి. ప్రధానంగా ఆర్ అండ్ బీ రోడ్లు తారు కంకర లేచిపోయి గుంతలమయమై వాహన రాకపోకలు ఇబ్బందిగా మారింది. సోమవారం రాత్రి కురిసిన వర్షానికి రహదారులు అన్ని బురద మయమయ్యాయి. ఆర్ అండ్ బీ అధికారులు కనీసం మరమ్మత్తులను కూడా చేయకపోవడంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఇనగలూరు పాలూరు సంతకోవ్వూరు ఈ గ్రామాల వద్ద రోడ్డు గుంతలమయమైంది ఇనగ లూరు వద్ద వర్షపు నీరు బయటకు వెళ్లే వీలు లేక రోడ్డుపైనే నిల్వ ఉండడంతో కుంటల నీరు నిల్వ ఉంది దీంతో వాహనచోదకులు ఆ రోడ్డులో ప్రయాణిం చేందుకు నరకం చూస్తున్నారు. ద్విచక్ర వాహనదారులు బురద నీటిలో పడి గాయాల పాలవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రయాణికులు కోరుతున్నారు.

# మదనపల్లె డివిజన్‌లో నమోదైన వర్షపాతం వివరాలు



మదనపల్లె క్రైమ్ మేజర్ న్యూస్ : మదనపల్లె డివిజన్లో సోమవారం రాత్రి 10 గంటల నుండి భారీ వర్షం కురవడంతో క్రింద తెలిపిన మండలాల్లో నమోదు అయిన వివరాలు... మదన పల్లె సబ్ డివిజన్లో అత్యధి కంగా పెద్దమండెంలో 90.8 మి.మీటర్ల వర్షం కురవగా అత్యల్పంగా రామ సముద్రంలో 24.6 మిల్లీ మీటర్ల వర్షం పడింది. ఇక మదనపల్లె 89.8, నిమ్మనపల్లె 54.4, కురబలకోట 70.4, బి. కొత్తకోట 37.4, తంబళ్లపల్లె 58.6, పెద్దతిప్ప సముద్రం 25.2, ములకళచెరువు 35.0, వాల్మీకిపురం 25.2, కలికిరి 37.2 మి.మీ వర్షం పడటంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ వర్షం ఖరీఫ్ లో పంటల సాగు చేసుకునే రైతులకు ఎంతగానో ఉపయోగ పడుతుందని అధికారులు చెబుతున్నారు.

# కోడూరు ఆర్టీసీ బస్టాండ్‌కు మహర్దశ

### టిడిపి ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి



రైల్వే కోడూరు మేజర్ న్యూస్. రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఆర్టీసీ బస్టాండ్ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న సందర్భంలో తెలుగుదేశం పార్టీ రథసారథిగా బాధ్యతలు చేపట్టిన ఇంచార్జ్ కింగ్ మేకర్ ముక్కారూపానందరెడ్డి ఎట్టకేలకు మంగళవారం విజయవాడలోని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ని స్థానిక ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్‌తో పాటు కలిసి అభివృద్ధిపై ప్రత్యేక నిధులు కేటాయించాలని అదేవిధంగా చాలా రోజులుగా ఆర్టీసీ బస్టాండ్ అదోగతిగా ఉన్న నేపథ్యంలో అభివృద్ధికి సహరిస్తానని మంత్రి చెప్పినట్లు రూపానంద రెడ్డి తెలిపారు. రానున్న రోజుల్లో రైల్వే కోడూరు నియోజకవర్గాన్ని అభివృద్ధిలో సస్యశ్యామలం చేస్తానని నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలు తప్పక నెర వేరుస్తానని ముక్కా రూపానంద రెడ్డి విలేకరులకు తెలిపారు.

# టైలరింగ్ వృత్తిలో మహిళలు రాణించాలి



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ సమాజంలోని మహిళలు టైలరింగ్ శిక్షణ ద్వారా అభివృద్ధిలోకి రాణించవచ్చని గ్లోబల్ సర్వీస్ నిర్వహకుడు ప్రార్ధసారథి తెలిపారు. మంగళవారం గ్లోబల్ ట్రస్ట్ ద్వారా మహిళలకు ప్రత్యేక శిక్షణ సమావేశాన్ని నిర్వహించారు. వృత్తిలో అధునాతన నైపుణ్యత మెలకువలు నేర్పించేందుకు సిద్ధంగా ఉన్నామని ఇప్పటికే వందలాదిమంది మహిళలకు టైలరింగ్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించి, వారి అభ్యున్నతికి కృషి చేశామని ప్రార్ధసారథి తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కోఆర్డినేటర్ భావన, ట్రైనర్ పాలింకోట పద్మావతి తోపాటు మహిళల పాల్గొన్నారు.

# బెదిరిస్తే రాజీనామా చేశాం

### ఆవేదన వ్యక్తం చేసిన వాలంటీర్లు



యర్రగుంట్ల మేజర్ న్యూస్ మండల పరిధిలో గల చిలమకూరు గ్రామంలోని సచివాలయలైన 1,2లల్లో మొత్తం 50 మంది వాలంటీర్లు తమ ను బెదిరించి రాజీనామా చేయించారని మంగళవారం ఇంచార్జ్ ఎంపీడీవో కు వినతిపత్రం అందజేశారు. మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా వాలంటీర్ల చేసే (ఎఫ్ ఓ ఏ ) ఫీల్డ్ ఆపరేషన్ ఏజెన్సీ సంస్థ సిబ్బంది వాలంటీర్లు అందరినీ రాజీనామా చేసి ప్రచారం చేస్తే తప్ప మీ ఉద్యోగాలు నిలకడగా ఉంటయాని, రాజీనామా చేయని పక్షంలో జీవోను రద్దు చేసి మిమ్మల్ని అందరిని తొలగిస్తామని బెదిరించారని అందుచేత వాలంటీర్లు అందరూ రాజీనామాలు చేయవలసి వచ్చిందని, మాకు ఉన్న ఉపాధిని కోల్పో వడం జరిగిందని, గత 5 సంవత్సరాలుగా ఎటువంటి లాబాపేక్ష లేకుండా అందరికీ నిస్వార్థంగా సేవ చేశామని, పై విషయాలన్నీ పరిగణలోనికి తీసు కొని తగు న్యాయం చేయాలని ఇన్చార్జి ఎంపీడీవో, ఇంచార్జ్ కార్యదర్శులకు వినతి పత్రాలు అందజేశారు.

# జాతీయ కీటక జనిత వ్యాధులపై ప్రజలకు అవగాహన కార్యక్రమం



బద్వేల్ మేజర్ న్యూస్ వరికుంట్లలో కీటక జనిత వ్యాదులు రాకుండా, అనగా దోమల ద్వారా వచ్చు జ్వరాలు పిల్లలకు రాకుండా ముందు జాగ్రత్త చర్యగా మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, మెదడు వాపు జ్వరం, మొదలగు వ్యాధులు రాకుండా పిచికారీ చేయించడం జరిగింది. జాతీ య కీటక జనిత వ్యాధులపై వైద్య సిబ్బందికి ఆశా కార్యకర్తలకు, గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని టి. నరసింహారెడ్డి, మలేరియా సబ్ యూనిట్ అధికారి, సిబ్బందికి, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్య క్రమంలో అంటువ్యాధులు, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, దోమలార్వా నియంత్రణ, మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడువాపు, పచ్చ జ్వరము మొదలగు జబ్బుల గురించి ప్రజ లకు అవగా హన కల్పించారు. ప్రజలు దోమల పట్ల తగు జాగ్రత్తలు పాటిం చాలని, దోమ కాటునుండి రక్షించు కోవడం కోసం దోమ తెరలు వాడాలని ఇంటి పరిసరా లు మరియూ ఇంటి బయట డ్రైనేజీ కాలువలు పరిశుభ్రముగా పెట్టుకోవాలని, నీరు నిల్వ లేకుండా ఎప్పటి కప్పుడు పారె విధముగా ఏర్పాటు చేసుకోవాలని, చెత్త చేదారాలను డ్రైనేజి కాలువల్లో వేయరాదనీ,మలేరియా సబ్ యూనిట్ అధికారి నరసింహారెడ్డి ఆరోగ్య విద్యద్వారా ప్రజలకు తెలిపారు. ఈ కార్య క్రమంలో బాలయ్య, కళాశాల ప్రిన్సిపాల్ మెర్సీ, ఆశాార్యకర్తలు, గ్రామ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

# పత్రికారంగ అభివృద్ధికి ఎమ్మెల్యే జహా చొరవ చూపుతారు

### ఏపీ సంపాదకుల ఉమ్మడి చిత్తూరు జిల్లాల అధ్యక్షులు పి.శ్రీనివాసులు



మదనపల్లె, మేజర్ న్యూస్ : రెండవ సారి ఎమ్మెల్యేగా విజయం సాధించిన మహమ్మద్ షాజహాన్ బాషా కృషి చేసా రని ఆంధ్రప్రదేశ్ సంపాదకుల ఉమ్మడి చిత్తూరు జిల్లాల అధ్యక్షులు, ఆదరణ మాస పత్రిక ఎడిటర్ పులిగుండ్ల శ్రీని వాసులు స్పష్టం చేశారు. ఇందులో భాగం గా మంగళవారం ఎమ్మెల్యే షాజహాన్ బాషాని ఆయన మర్యాదపూర్వ కంగా కలిసి శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పి.శ్రీని వాసులు మాట్లాడుతూ ఎమ్మెల్యే షాజహాన్ బాషా ప్రజల సమస్య లతో పాటు పాత్రికేయుల సమస్యల పట్ల మంచి అవగాహన ఉందన్నారు. పాత్రికేయుల సమస్యలను ఆయన తప్పక పరిష్కరిస్తారని నమ్మకం ఉంద న్నారు. ఎన్డీఏ పాలనలో పాత్రికేయ రంగం పూర్వవైభవం సంతరించుకుంటుందన్నారు. పాత్రికేయులకు నూతన అక్రిటిడేషన్లు, ఇళ్లస్థలాల మంజూరు ఇతర సమస్య లను ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చొరవ చూపాలని కోరామన్నారు. పాత్రికే యులు న్యాయపరమైన సమస్య లను తమ ప్రభుత్వం పరిష్కరిస్తుందని ఈ సందర్భంగా షాజహాన్ బాషా హామీ ఇచ్చారు.

# నిమ్మనపల్లెలో సమాచారం ఇవ్వడం లేదు



నిమ్మనపల్లె మేజర్ న్యూస్: నిమ్మనపల్లె ఆసుపత్రి సిబ్బంది ఫీల్డ్ వర్క్, ల్యాబ్ పరీక్షల నిలిపివేత, ఆస్పత్రిలో హాజరు అవకతవకలపై ఆర్టీఐ ద్వారా సమాచారం అడిగితే ఇవ్వడంలేదని రంగమ్మ ఆరోపిం చారు. మదనపల్లెలో ఆమె మాట్లా డారు. ఆసుపత్రిలో అవకతవకలపై వైద్యాధికారి, సిబ్బంది స్పందిం చడం లేదన్నారు. ఉన్నతాధికారులు స్పం దించి న్యాయం చేయాలని కోరారు.

# చెరువు కాదు ఇది సిసి రోడ్డే

ఖాజీపేట, మేజర్‌న్యూస్ : ఇదేదో చెరువు అనుకుంటే భ్రమలో పడినట్టే ఇది మండల కేంద్రమైన ఖాజీపేటలోని పుల్లూరు పంచాయతీ పరిధిలోని పుల్లూరు హరిజన వాడలో సిసి రోడ్ల పరిస్థితి వివరాల్లోకి వెళితే పుల్లూరు పంచాయతీ పరిధిలోని పుల్లూరు హరిజనవాడలో చిన్నపాటి వర్షం పడిన కూడా రహదారులు నీటి కుంటలుగా మారుతున్నాయని గ్రామ ప్రజలు వాపోతున్నారు గతంలో పలుమార్లు అధికారులకు చెప్పిన ఎవరు పట్టించుకోవడం లేదని ఎన్ని ప్రభుత్వాలు మారినా మా గ్రామం అభివృద్ధి చెందలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఎవరిని అడిగినా కూడా మన ప్రభుత్వం వస్తే మారుస్తామని ఒక పార్టీ వారేమో మన ప్రభుత్వం వస్తే మారుస్తామని ఇంకో పార్టీ వారు ఇలా చెప్పడమే కానీ చేసింది ఏమీ లేదని గ్రామంలోని ప్రజలు మండి పడుతున్నారు రహదారుల్లో ఈ విధంగా నీరు నిలబడితే దోమలు అధికంగా వృద్ధి చెందుతాయని ఆ దోమలు వృద్ధి చెందడం వలన మా పిల్లలకు మలేరియా టైఫాయిడ్ వంటి విష జ్వరాలు వచ్చే అవకాశం ఎంతైనా ఉందని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కావున సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి గ్రామంలో డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేసి సమస్యకు శాశ్వత పరిష్కారం చేపట్టి మాకు న్యాయం చేస్తారని వారు కోరారు



# ఉపాధి హామీ కూలీలకు అన్నదాన కార్యక్రమం

సిద్దవటం మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రతి పేదవానికి కడుపునిండా భోజనం పెట్టే విధంగా అన్నా క్యాంటీన్లు ఏర్పాటు సందర్భంగా సిద్దవటం మండలం పెద్దపల్లి గ్రామపంచాయతీ గ్రామ మహిళా సర్పంచ్ తుర్ర చిన్నక్క ఆధ్వర్యంలో మంగళవారం 400 మంది ఉపాధి హామీ కూలీలకు ఉచితంగా భోజన వసతి ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్వహణ కార్యదర్శి కాడే శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో మా కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక పేదల పక్షాన ప్రతి పేదవాడికి కడుపునిండా అన్నం పెట్టే విధంగా అన్నా క్యాంటీన్లు ఏర్పాటు సందర్భంగా మా గ్రామంలో మా గ్రామ సర్పంచ్ తుర్ర చిన్నక్క అధ్యక్షతన ఉపాధి హామీ కూలీలకు భోజనం వసతి ఏర్పాటు చేశామని మా పార్టీ నిరుపేదల పార్టీ అని ప్రతి పేదవాడు కడుపునిండా అన్నం తినే విధంగా మా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నా క్యాంటీన్లు మళ్లీ పెట్టడం చాలా గొప్ప విషయమని వైసీపీ ప్రభుత్వంలో కక్షపూర్వత రాజకీయాలతో పేదవాడు అన్నం తినకుండా క్యాంటీన్లు మూసివేశారని ఆయన మండిపడ్డారు ఎన్నికల్లో చెప్పిన వాగ్దాన ప్రకారం వైసీపీ ప్రభుత్వంలో పనిచేసిన వాలంటీర్లను ప్రతి ఒక్కరిని విధుల్లో తీసుకున్నారని అది మా పార్టీ యొక్క గొప్పతనం అని వైసిపి ప్రజా ప్రతినిధులు కూటమి ప్రభుత్వం వస్తే వాలంటరీ వ్యవస్థ ఉండదు అని ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు తీసుకువెళ్లారని ఆయన అన్నారు మా నాయకుడు చంద్రబాబు నాయుడు చెప్పిన వాగ్దానం మేరకు ప్రతి వాలంటీర్ కి 10 వేల రూపాయలు



జీతం అందించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తుందని ఆయన అన్నారు ఇప్పటికైనా వైసిపి వారు తప్పుడు ప్రచారాలు మానుకొని రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రతినిధి తుర్ర ప్రతాప్ నాయుడు,సిద్దయ్య నాయుడు, వెంకటరమణ నాయుడు,సుబ్బయ్య, చంద్ర నాయుడు, భాకరాపేట యూత్, గ్రామ ప్రజలు ఉపాధి హామీ కూలీలు,ఫీల్డ్ అసిస్టెంట్లు మేటీలు పాల్గొన్నారు

# మంత్రి ,ఎమ్మెల్యేలను కలిసిన వైవియు వి.సి.

## శుభాకాంక్షలు తెలిపి విశ్వవిద్యాలయం గురించి వివరించిన విసి

కడప, వైవియూ, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా ,యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రామ ప్రసాద్ రెడ్డిని యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్, కులసచివులు ఆచార్య వైపి వెంకటసుబ్బయ్య కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. యోగి వేమన విశ్వవిద్యాలయం అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. రాయచోటిలో యోగి వేమన విశ్వవిద్యాలయం పోస్ట్ గ్రాడ్యుయేషన్ సెంటర్ స్థితిగతులను వివరించారు. ప్రభుత్వ విధానాల ప్రకారం విశ్వవిద్యాలయ ప్రగతికి పూర్తి సహకారం అందిస్తామని మంత్రి స్పష్టం చేశారని ఈసి తెలిపారు. విద్యాసంస్థల అభివృద్ధికి తను ఎప్పుడు ముందుంటానని మంత్రి చెప్పారు. అనంతరం కడప శాసనసభ్యురాలు మాధవి రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కమలాపురం శాసనసభ్యులు పుత్త కృష్ణ చైతన్య రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. విశ్వవిద్యాలయ అవసరాలు జరుగుతున్న అభివృద్ధి గురించి వివరించారు. వైవియూ అభివృద్ధికి తమ సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు.







# పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



బి. కొత్తకోట, మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా బి.కొత్తకోట పట్టణం లోని జడ్పీ హైస్కూల్లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు. జడ్పీ హైస్కూల్లో 1975 –76లో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు 20 మంది ఒకే వేదికపైకి చేరుకుని ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. వారి క్షేమ సమాచారాలు అడిగి తెలుసుకున్నారు. సమావేశానికి ముఖ్య అతిథిలుగా స్కూల్ ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఎంత ఉన్నత స్థాయిలో ఉన్నా క్రమశిక్షణతో మెలుగుతూ సమాజాభివృద్ధిలో పాలు పంచుకోవాలని వారు సూచించారు. మొదట సరస్వతి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాటి జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. 48 ఏళ్ల తర్వాత కలయిక జరగడంతో పాఠశాలలో ఉదయం నుంచి సాయంత్రం వరకూ సందడిగా గడిపారు. మేము చదివిన ఈ పాఠశాల అభివృద్ధికి తమ వంతు సాయం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు ఎం ఎస్ చంద్రశేఖర్ రెడ్డి, బషీర్, కుడుము అనురాధ, ఉషా వాణి, చంద్రకళ, సుమంగళ కృష్ణకుమారి, శోభారాణి , పద్మావతి దేసుఅరుణ, సకల శోభ, సకల పద్మావతి, పలువురు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతు చల్లగా ఉంటేనే..
# రాజ్యం సుభిక్షం..!!

మొదటిపేజీ తరువాయి

ఈ కార్యక్రమ ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించేందుకు.. కడప నగర సమీపంలోని ఊరుకురు వ్యవసాయ పరిశోధనా క్షేత్రం(కృషి విజ్ఞాన కేంద్రం) లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి.. ముఖ్య అతిథులుగా జిలా కలెక్టర్ వి.విజయ్ రామరాజుతో పాటు.. కడప ఎమ్మెల్యే ఆర్. మాధవి రెడ్డి, జేసీ గణేష్ కుమార్ హాజరయ్యారు. ప్రత్యక్ష ప్రసారం ద్వారా ప్రధాని నరేంద్రమోడీ ప్రసంగాన్ని వీక్షించిన అనంతరం..17వ విడతగా జిల్లా వ్యాప్తంగా 1,86, 640 మంది లబ్ధిదారులైన రైతులకు రూ.37.328 కోట్లను మెగా చెక్కును అతిథుల చేతుల మీదుగా అందజేయడం జరిగింది. అంతే కాకుండా ప్రకృతి వ్యవసాయంలో కృషి శక్తి కార్యక్రమం ద్వారా శిక్షణ పొందిన ఎస్.హెచ్.జి. మహిళలకు సర్టిఫికెట్లను పంపిణీ చేయడం జరిగింది. అనంతరం వారి మనో భావాలను, అనుభవాలను కూడా రైతు మహిళలు వివరించారు. అనంతరం ముఖ్య అతిధులు కెవికెలో మహిళా రైతులు ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఏడాదిలో మూడు విడతలుగా 2000 చొప్పున పంపిణీ చేసే పిఎం కిసాన్ సమ్మాన్ సాయం.. రైతులకు ఎంతో ఆర్థిక బలాన్ని చేకూర్చి పెట్టుబడి సాయంగా ఉపయోగపడుతోందన్నారు. ప్రభుత్వం వ్యవసాయంలో సంప్రదాయ పద్ధతులను అవలంభించడం ద్వారా.. మన ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చన్నారు. ప్రతి ఒక్కరూ ఉన్న కొద్దిపాటి స్థలంలో కూడా ఇంటి పరిసరాల్లోనే కిచెన్ గార్డెన్లను పెంచుకోవాలన్నారు. ప్రకృతి సాగువైపు రైతులు మొగ్గు చూపాలన్నారు. మహిళా రైతులకు డిఆర్డీఏ ద్వారా ప్రకృతి వ్యవసాయం సాగులో సర్టిఫికేషన్ ప్రోగ్రాం కోసం 4 సంవత్సరాలు క్షేత్ర స్థాయిలో సాగుబడి చేయవలసి ఉంటుందని.. తద్వారా మంచి శిక్షణతో పాటు ఆరోగ్యకరమైన, సంప్రదాయమైన పంటల సాగు దిగుబడులను సమాజానికి అందించవచ్చన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించే సదుపాయాలను సద్వినియోగం చేసుకుని.. తక్కువ ఖర్చుతో అధిక లాభాలు అందుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఎమ్మెల్యే మాధవి రెడ్డి మాట్లాడుతూ.. అన్నదాతకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చిన ప్రభుత్వం మనది అన్నారు. ఈ ఏడాది 3వ విడతలో భాగంగా రూ.2000 వేలు అర్హులైన రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం సంతోషించదగ్గ విషయం అన్నారు. దేశానికి వెన్నుముక అయిన రైతు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని భావించిన ప్రధాని నరేంద్రమోదీ పిఎం కిసాన్ సమ్మాన్ ఆర్థిక సాయాన్ని అందించడం జరుగుతోందన్నారు. ద్వారా.. వ్యవసాయంపై రైతుల్లో మరింత మక్కువ పెరిగిందన్నారు. దీంతో గ్రామ సీమలో రైతులు సాగుబడిని పండుగ వాతావరణంలో చేపడుతున్నారన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి నాగేశ్వరరావు, డిఆర్డీఏ, మెప్మా పీడీలు ఆనంద్ నాయక్, సురేష్ బాబు, సెర్ఫ్ డైరెక్టర్, కెవికె శాస్త్రవేత్త వీరయ్య, ఆదర్శ రైతు శ్రీనివాసులు రెడ్డి, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## టీడీపీ,జనసేన జెండాల ఆవిష్కరణ



ములకలచెరువు,మేజర్ న్యూస్ తంబళ్లపల్లె నియోజకవర్గం పెద్దతిప్ప సముద్రం మండలంలోని మిట్టసోంపల్లిలో మంగళవారం టీడీపీ జనసేన పార్టీల జెండాల ఆవిష్కరణ నియోజకవర్గ జనసేన ఇంచార్జీ పోతుల సాయి నాథ్, తెలుగుదేశం నాయకులు మంత్రి గిరిధర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిం చారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. జనసెన ఇంచార్జీ పోతుల సాయినాథ్ మాట్లాడుతూ యన్డియే కూటమి ప్రభుత్వం అధికారంలో వుందని కూటమి పార్టీలు కలిసి కట్టుగా పనిచేశాయని అందుకే అధికారం లోకి వచ్చామని ఇకమీదట కూడా కూటమి నాయకులు కార్యకర్తలు అందరం కలిసి కట్టుగా పనిచేయాలని అలా చేస్తేనే తిరిగి మరలా అధికారంలోకి వస్తా మని తెలిపారు. మన ప్రభుత్వం అధికారంలో వుందని తప్పకుండా మన గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందాం అని తెలిపారు. తెలుగుదేశం నాయకులు మంత్రి గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ జెండాలు ఆవిష్కరణ కార్యక్రమం సంతో షంగా వుందని అందరూ కలిసి కట్టుగా పనిచేయాలని గ్రామాల అభివృద్ధి చేసుకోవాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అనితా సురేష్, ఉపసర్పంచ్ గంగులమ్మ, జనసేన పీటిఎం మండలం అధ్యక్షులు శంకర్, జన సేన ఉపాధ్యక్షులు సూరి, తంబళ్లపల్లె నియోజకవర్గం జనసేన ఉపాధ్యక్షులు మురళి కృష్ణ, మస్తాన్ రెడ్డి, తరుగు శివారెడ్డి, టీడీపీ నాయకులు శ్రీకాంత్ మంజునాథ మల్లికార్జున, గురుమూర్తి, లక్ష్మీపతి, వెంకటేష్, బాలు, చలపతి, రమేష్, జనసేన నాయకులు నరేష్, ధన, ప్రవీణ్, సాయివర్ధన్, రవి, నాగేంద్ర, రమేష్, మంజు, యశ్వంత్, అంజి, టిడిపి జనసేన బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రైవేట్ విద్యాసంస్థల్లో తనిఖీలు నిర్వహించి గుర్తింపు రద్దు చేయాలి



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ మండల పరిధిలో ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించని ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో తనిఖీలు నిర్వహించి గుర్తింపు రద్దు చేయాలని ప్రొద్దుటూరు నియోజకవర్గ అభివృద్ధి వేదిక కన్వీనర్ గంజికుంట నాగరాజు ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి శోభ రాణి ని కలిసి సమస్యలతో కూడిన వినతి పత్రం ఇచ్చారు.. ఈ సందర్భంగా గంజి కుంట నాగరాజు మాట్లాడుతూ.. మండల పరిధిలో ఉన్న పలు కార్పొరేట్ ప్రైవేట్ విద్యా సంస్థలు ప్రభుత్వ నియమ నిబంధనలు ఏమాత్రం లెక్క చేయక పోవడమే కాకుండా స్కూలు ప్రారంభ దిశలో ప్రభుత్వ అనుమతి పొందే చెక్లిస్ట్ ప్రకారం మొత్తం 24 అంశాల్లో గాను ఏ ఒక్క అంశాన్ని కూడా పాటించ కుం డా, ఇష్టానుసారంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని, 25% రిజర్వేషన్ ప్రకారం పేద విద్యార్థులకు ఏ విద్యాసంస్థ ఉచిత విద్యను అందిం చడం లేదని, ఓకే గుర్తింపు పేరుతో రకరకాల ఆకర్షణీయమైన పేర్లతో ఎక్కడ పడితే అక్కడ మౌలిక వసతులు, ఆట స్థలాలు, సరైన ఎక్విప్మెంట్స్ లేని క్యాంపస్ లు నిర్వహిస్తున్నారన్నారు. తద్వారా విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురి అయ్యే అవకాశం ఉందని విద్యను వ్యాపారంగా మార్చి అంగట్లో సరుకు లు మాత్రం అమ్ముతున్న యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవా లని లేని పక్షంలో విద్యార్థులందరినీ ఏకం చేసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయడానికి వెనకాడ బోమ్మన్నారు. స్పందించిన మండల విద్యాశాఖ అధికారి మీరు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా తక్షణమే తనిఖీలు నిర్వహించి నిబంధనలు అతిక్ర మిస్తున్న విద్యా సంస్థలపై చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో ప్రొద్దుటూరు నియోజకవర్గ అభివృద్ధి వేదిక కన్వీనర్ గంజి కుంట నాగరాజు సభ్యులు మహబూబ్ బాషా, రసూల్ బి పాల్గొన్నారు.

# అనాధ బిడ్డలకు అన్యాయం చేస్తే సహించేది లేదు : షాజహాన్ బాష

### ఏఎంసి అధికారులతో చర్చించి ఆదేశించిన ఎమ్మెల్యే

మదనపల్లి మేజర్ న్యూస్ మదనపల్లి మండలం పోతబోలు పంచాయతీ సానిటోరియంలోని ఆరోగ్యవరం మెడికల్ సెంటర్ ఆధ్వర్యంలో ఉన్నటువంటి టిఆర్సిఆర్ బిల్డింగును గతంలో ఆదాము చిల్డ్రన్స్ చారిటబుల్ ట్రస్ట్ అనాధ పిల్లల ఆశ్రమానికి ఇచ్చారు.అయితే ఎన్నికల నేపథ్యంలో ఆ టీఆర్సీఆర్ బిల్డింగ్ ను పోలింగ్ కొరకు తాలూకా సీఐ మమ్మల్ని తాత్కాలికంగా ఖాళీ చేయమనండంతో బిల్డింగ్ తాళాలు సీఐకి ఇచ్చిన తర్వాత స్థానికంగా ఉన్న అన్నిస్ మోసెస్ అనే వ్యక్తిఆసరాగా తీసుకొని అదే టీఆర్సీఆర్ బిల్డింగ్ లో ఉన్న ఉన్న వస్తువులను సదరు వ్యక్తి దౌర్జన్యంగా బయట పడేయడంతో ఉన్నఫలంగా అనాధ ఆశ్రమాన్ని నడుపుతున్న ఆదాము చిల్డ్రన్స్ చారిటబుల్ ట్రస్ట్ చంటి బిడ్డలతో పక్కనే ఉన్న పాడుబడ్డ భవనంలో ఉంటూ పోలింగ్ తర్వాత మేము భవనంలోకి వెళ్తే రౌడీ గుండాలతో మాపై దాడిచేయగా తమకు న్యాయం చేయాలని మదనపల్లి డి.ఎస్.పి, తాలూకా సిఐకి విన్నవించుకున్నప్పటికీ వారు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో గౌరవ కోర్టును సంప్రదించి స్టేటస్కో తీసుకొని తిరిగి పోలీసులకు చూపించి న్యాయం చేయాలని వేడుకున్నా ఖాకీలలో కనికరం కానరాలేదు.

గతంలో ఎమ్మెల్యే నవాజ్ భాష దృష్టికి సైతం ఈ సమస్య తీసుకొని వెళ్లారు. ఎమ్మెల్యే సైతం స్థానిక వైసీపీ నేతకేమద్దతుగా నిలవడంతో అతను సుమారు 80 మంది రౌడీమూకలతో అల్లర్లు సృష్టించి పిల్లలను సైతం భయభ్రాంతులకు గురి చేశారు. పెద్ద ఎత్తున కర్రలు రాళ్లతో రావడంతో మరొకసారి పోలీసుల దృష్టికి సైతం తీసుకుని వెళ్లడంతో అధికార పార్టీకి సం బం ధించిన ప్రజాప్రతినిధుల అండతో పోలీసులు సైతం మిన్నకుండి పోయారు. చేసేదిలేక కొత్త ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా ఎన్నికైన షాజహాన్ భాష గారి దృష్టికి మా సమస్యను తీసుకుని వెళ్లడంతో మా అభ్యర్థన మేరకు ఎమ్మెల్యే



షాజహాన్ భాషా సోమవారం రాత్రి సానిటోరియంలోని మేము ఆశ్రయం పొందుతున్న పాత భవనాన్ని చూడ్డానికి రావడంతో అప్పటివరకు వెలుగుతున్న వీధి దీపాలు బిల్డింగు విద్యుత్ సరఫరాను ఒక్కసారిగా సదరు అన్నిస్ మోసెస్ అనే వ్యక్తి నిలిపేసాడు.చీకట్లోనే ఎమ్మెల్యే షాజహాన్ భాషా తాముంటున్న పాడుగడ్డ భవనాన్ని చూసి చలించిపోయాడు.వెంటనే ఏఎంసి డైరెక్టర్ ను పిలిచి గతంలో వీరు ఉంటున్న భవనానికి చేసినటువంటి అగ్రిమెంట్ చూపించి అగ్రిమెంట్ అనేది వ్యక్తి ఇచ్చేది కాదు ఒక సంస్థ తరపున ఇచ్చేదని గతంలో వీరికి ఇచ్చిన అగ్రిమెంట్ ని ప్రాతిపదికన తీసుకొని మూడు రోజుల్లో వీరికి న్యాయం చేయాలని ఆదేశించారు. మళ్లీ మూడు రోజుల్లో తాను ఇక్కడికేపర్యటనకు వస్తానని ఆలోపు ఆదాము చిల్డ్రన్స్ చారిటబుల్ ట్రస్ట్ వారిని టిఆర్సిఆర్ బిల్డింగ్ లోకి ఏర్పాటు చేసే విధంగా చూడాలని తెలిపారు.

## మెరుగైన పారిశుధ్యానికి చర్యలు తీసుకోండి

### మునిసిపల్ అధికారులకు ఎమ్మెల్యే జహా ఆదేశం



మదనపల్లె,మేజర్ న్యూస్ : పట్టణంలో సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాల్లో ఎమ్మెల్యే షాజహాన్ బాషా పర్యటించి స్థానిక ప్రజల ఇబ్బందులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.అధ్వాన్నంగా వున్న పారిశు ద్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సిబ్బందిని ఆదేశించారు.మురుగునీటి కాలువలు, గోతులు రోడ్లు పరిశీలించడం జరిగింది. మంగళవారం స్థానిక పి అండ్ టి కాలనీ,కురువంక,సొసైటీ కాలనీ,సప్తగిరి నగర్ తదితర ప్రాంతాలలో వర్షానికి వర్షపు నీరంతా రోడ్డుపైకి వస్తు ఇండ్లలోకి చేరడంతో ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో మంగళవారం షాజహాన్ బాషా అధికా రులతో పర్యటించారు.యుద్ధ ప్రాతిపదికిన మున్సిపల్ సిబ్బందితో కాలువలు శుభ్రం చేయించడతో మురుగు నీటి కాలువల్లో పూడిక తీయించడం, చెత్త ను వెంటనే తొలగించడం జరిగింది. ప్రజలకి ఇబ్బంది లేకుండా మురుగు కాలు వలు కొత్తవి నిర్మాణం చేయాలని, తాగునీరు మూడు రోజులకు ఒకసారి సరఫరా చేయాలని అధికారులకు ఆదేశించారు.ప్రజల సమస్యలు సత్వరమే పరిష్కరించిన మనసున్న నాయకుడు షాజహాన్ బాషా అని స్థానిక ప్రజలు ప్రశంసల వర్షం కురిపించాడు.ఆయన నాయకత్వంలో మదనపల్లి మున్ముందు మరింత అభివృద్ధి సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రమీల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మూడేళ్లవుతున్నా ...
## వైయస్సార్ జిల్లా గానే సూచిక బోర్డులు




చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కోసం మూడు సంవత్సరాల ముందే జిల్లాల పునర్వ్యవస్థీకరణ జరిగిన విషయం వాస్తవం అక్షర సత్యం జిల్లా కలెక్టర్ వైయస్సార్ జిల్లాగా ఉన్న పేర్లను అన్నమయ్య జిల్లాగా మార్పు చేయాలని ఆదేశాలు ఇచ్చినప్పటికీ చిట్వేలు అధికారులు పాటించకపోవడం తీవ్ర విమర్శలకు తా విస్తుంది మండల కార్యాలయాల సూచిక బోర్డులలో మార్పు చేయకపోవడం నిర్లక్ష్యానికి ప్రత్యేకంగా చెప్పవచ్చు రాష్ట్ర ప్రభుత్వం అన్నమయ్య జిల్లాగా గెజిట్ నోటిఫికేషన్ కూడా రిలీజ్ చేసిన విషయం తెలిసినదే చిట్వేలి సాక్షాత్తు మండల పరిషత్ కార్యాలయము పేరును సూచిక బోర్డులో మార్పు చేయకపోవడం మనం గమనించవచ్చు అలాగే గ్రంథా లయము, అంగనవాడి సెంటర్, ఉపాధి హామీ కార్యాలయాల సూచిక బోర్డులలో ఇంకనూ కూడా వైయస్సార్ జిల్లా గానే ఉంచడం సమంజసం కాదు అని చిట్వేలి లోని యువత సమాజ సేవకులు హెచ్చరిస్తున్నారు కొన్ని కార్యాలయాలు సూచిక బోర్డులలో అయితే జిల్లా పేరు కూడా రాయకపోవ డం గమనించవచ్చు అనునిత్యం ప్రజలు కార్యాలయాలకు వస్తుంటారు వారు కూడా అధికారులను విమర్శిస్తున్నారు పేరు మార్చాలని డిమాండ్ చేస్తున్నారు ఇప్పటికైనా తక్షణమే మండల స్థాయి ఉన్నత అధికారులు స్పందించి వైయస్సార్ జిల్లా పేరును మార్చి అన్నమయ్య జిల్లాగా సూచిక బోర్డులను సరిదిద్దుతారని సరిదిద్దాలని ముక్తాపంతో ప్రజలు డిమాండ్ చేస్తున్నారు .

## చిట్వేలి బస్టాండ్ గోడపై చెట్టు తొలగించిన అధికారులు


### సూర్య దినపత్రిక వార్తకు స్పందన

చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం పట్టణంలో ఉన్న ఆర్టీసీ బస్టాండ్ ప్రయాణికులకు అసౌకర్యాన్ని కలిగిస్తుంది ఈ విషయాన్ని సూర్య దినపత్రికలో చిట్వేలు బస్టాండులో ప్రయాణికులకు తీవ్ర ఇక్కట్లు శీర్షికన వార్త ప్రచురితమైన విషయం పాఠకులకు విదితమే స్పందించిన ఆర్టీసీ అధికారులు బస్టాండ్ ప్రాంతంలో చర్యలను ముమ్మరం చేశారు చిట్వేలు బస్టాండ్ గోడ పైన ఉన్న భారీ వృక్షాన్ని తొలగించారు.సూర్య దినపత్రిక కూడా సమస్యల పరిష్కారంలో ముందంజలో ఉందని ప్రజలు కొనియాడారు



# పవన్ కళ్యాణ్‌కు డిప్యూటీ సీఎం పదవి రావడం పట్ల హర్షం వ్యక్తం

## జనసేన నేత దాసరి రవిశంకర్



కడప సిటి, మేజర్‌న్యూస్: జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం పదవి చేపట్టి సచివాలయానికి రానున్న సందర్భంగా ఆ పార్టీ పులివెందుల నియోజకవర్గ నాయకులు దాసరి రవిశంకర్ మంగళవారం ఒక ప్రకటనలో స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలిపారు అమరావతి రైతులు,జనసేన నాయకులు, కార్య కర్తలు స్వాగత ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు క్యాంపు కార్యాలయంలో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల అధికారుల పరిచయ కార్యక్రమం తర్వాత బుధవారం సచివాలయంలో డిప్యూటీ సీఎంగా జనసేనాని బాధ్యతలు స్వీకరిం చ నున్నారని పులివెందుల నియోజ కవర్గ జనసేన నాయకులు దాసరి రవి శంకర్ తెలిపారు.

# బైకు, లారీ ఢీ ఒకరు మృతి మరోకరికి తీవ్ర గాయాలు



రాజంపేట, మేజర్‌న్యూస్ :రాజంపేట మండలం ఊటుకూరు సమీపం లోని అశోక గార్డెన్స్ వద్ద మంగళవారం ఉదయం 11 గంటలకు బైకు లా రెడ్డి కొన్న సంఘటనలో ఒకరు మృతిచెందగా మరొకరు తీవ్రంగా గాయ పడ్డారు. ప్రమాద బాధితులు పుల్లంపేట మండలం బావికాడపల్లికి చెందిన రమణయ్య మణిలు పుల్లంపేట నుంచి రాజంపేటకు వస్తుండగా అశోక గార్డెన్స్ వద్ద ఈ ప్రమాదం చోటుచేసుకుంది ప్రమాదంలో రమణ అక్కడికక్కడే మృతిచెందగా మణి తీవ్ర గాయాలు పాలయ్యారు గాయపడిన మణి ని చికిత్స నిమిత్తం రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మన్నూరు పోలీసులుతెలిపారు.

# పంచాయతీకి పిలిచి యువకునిపై హత్యాయత్నం




మదనపల్లె క్రైమ్, మేజర్‌న్యూస్ : మాట్లాడే పని ఉందని పంచాయతీకి పిలిచి స్థానిక బసినికొండ యువకులు ఎలక్ట్రీషియన్ పై రాళ్లతో మూకుమ్మడిగా కొట్టి హత్యాయత్నానికి పాల్పడ్డారు. సోమవారం రాత్రి కలకలం రేపిన ఘటనకు సంబంధించి బాదితుని కుటుంబీకులు, ఆస్పత్రి ఔట్ పోస్టు పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. నిమ్మనపల్లి రోడ్డు, బసిని కొండలో కాపురం ఉంటున్న నాగరాజ కొడుకు వెంకటేష్ (24) తన తండ్రి చనిపోవడంతో తల్లి అదేమ్మ, భార్య మాధవి ల ను పోషించు కోవడానికి ఎలక్ట్రిషన్ వర్క్ చేస్తున్నాడు. ఈ క్రమంలో గంజాయి బ్యాచ్ తన స్నేహితుని కొట్టడంతో నిలదీసిన పాపానికి ప్రత్యర్థులు కక్ష పెంచుకున్నారు. సోమవారం రాత్రి ఎనిమిది గంటల సమయంలో వెంకటేష్ ఉన్న ఇంటికి సుమారు 20 మంది యువకులు వచ్చి వెంకటేష్ ను మాట్లాడే పని ఉందని శశి వర్గీయులు బయటకు లాక్కెళ్ళారు. స్థానిక జెడ్పి హై స్కూల్ వద్దకు పిలుసుకొచ్చి రాళ్లతో మూకుమ్మడిగా దాడి చేసి ఘాతుకానికి వడిగట్టారు. స్థానికులు గమనించి బాదితున్ని జిల్లా ఆస్పత్రికి తరలించి వైద్యం అదించడంతో చికిత్స పొందు తున్నాడు.... ఆస్పత్రి ఔట్ పోస్టు పోలీసులు సమాచారాన్ని టూ టౌన్ పోలీసులకు చేరావేశారు....

# ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరం

## ఐవీఎఫ్ స్పెషలిస్ట్ డాక్టర్ ప్రమోద



కడప అర్బన్, మేజర్‌న్యూస్: కడప లోని మాతృశ్రీ ఐవిఎఫ్ క్లినిక్ ఆధ్వ ర్యంలో రాజంపేట రైల్వే స్టేషన్ రోడ్ నందున్న రామచంద్ర హాస్పిటల్‌లో ఈ నెల 20 వ తేదీన ఉచిత సంతాన సాఫ ల్య వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ప్ర ముఖ సంతాన సాఫల్య వైద్య నిపుణురా లు, లాప్రో స్కోపీ సర్జన్ డాక్టర్ వై. ప్రమోద రహ తెలిపారు. మంగళవారం నగరంలోని సురక్ష సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఆమె మీడియాతో మాట్లా డుతూ మాతృశ్రీ ఐవిఎఫ్ క్లినిక్ ఆధ్వర్యంలో సామాజిక సేవా దృక్పథంతో వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నా మన్నారు.రాయలసీమకు చెందిన ప్రజలు సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా ప్రపంచ స్థాయి నాణ్యత ప్రమాణాలు తమ వద్ద ఉన్నాయన్నారు. అనతి కాలంలోనే ఎందరికో సంతానం ప్రాప్తిని కల్పించామని తెలిపారు. కార్పొరేట్ వైద్యాన్ని సామాన్యులకు సైతం చేరువ చేసేందుకు వీలుగా ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరాన్ని నిర్వహిస్తు న్నామన్నారు. సంతాన సాఫల్యం పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు.ఈ శిబిరంలో డాక్టర్ కన్సల్టేషన్ ఉచితమని, దంపతుల కు కౌన్సిలింగ్ కూడా ఇస్తామన్నారు. అలాగే శిబిరానికి విచ్చేసిన వారికి తమ ఆసుపత్రిలో 30 రోజుల పాటు ఉచిత ఓపీ సౌకర్యం ఉంటుందని తెలిపారు.ఐవిఎఫ్,ఐయుఐ తదితరాల్లో శిబిరానికి విచ్చే సిన వారందరికీ రాయితీ ఉంటుందని తెలిపారు.కావున రాజంపేట పరిసర ప్రాంతాల ప్రజలు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించా రు.పేర్ల నమోదు కొరకు 9866862008, 7995629110 అనే సెల్ నెం బర్లను సంప్రదించాలని డాక్టర్ కోరారు.

# ఇసుక కుంభకోణంపై ఆర్డీవో కు ఫిర్యాదు!

**600 కోట్ల విలువచేసే ఇసుక దందా చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి**

**రాయలసీమ కమ్యూనిష్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి.**



కమలాపురం మేజర్‌న్యూస్ : కడప రెవిన్యూ డివిజన్ వల్లూరు మండలం ఆదినిమ్మాయిపల్లె గ్రామం వద్ద ఆనకట్టకు ముందు ఇసుక మాఫియా అక్రమంగా 600 కోట్లు విలువచేసే ఇసుకను ఎలాంటి అనుమతులు లేకుండా తరలించడం జరిగిందని రాష్ట్ర కమ్యూనిష్టు పార్టీ కార్యదర్శి ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. మంగళవారం ఈ సందర్భంగా రవిశంకర్ రెడ్డి మాట్లాడుతూ 2019 నుండి 2024 వరకు ఐదు సంవత్సరాల పాటు ఎలాంటి అనుమతులు తీసుకోకుండా వేలాది ట్రిప్పర్లతో ఆదినిమ్మాయిపల్లె ఆనకట్ట వద్ద ఇసుకను అక్రమంగా తరలించారు. ఈ ఇసుక మాఫియా ముఠాను పట్టుకొని వారిపై విచారణ జరిపించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రాయలసీమ కమ్యూనిష్టు పార్టీ తరుఫున ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఆర్డీవో వెంటనే స్పందించి ఈ కుంభకోణంపై ముగ్గురు అధికారులతో కమిటీ ఏర్పాటు చేసి విచారణ జరిపిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఇలా దొంగగా అక్రమంగా తోలుకొంటున్న ఇసుక టిప్పరు గతంలో ఒక మహిళపై దూసుకెళ్లడంతో ఆమెకు కాలు విరగడం జరిగింది. కొందరు స్వార్థం కోసం అమాయకుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఇసుక మాఫియాను అరికట్టాలని అయన ఆవేదన చెందారు. సంబంధిత అధికారులు ఇసుక మాఫియా పైన న్యాయ విచారణ జరిపించి వారిపై కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ కమ్యూనిష్టు పార్టీ నాయకులు మగ్బూల్ బాష, సుబ్బరాయుడు, లక్ష్మీదేవి, రాయలసీమ ట్రేడ్ యూనియన్ నాయకులు సిద్ధరామయ్య, ఖాసీం, గంగన్న, అజయ్, రైతు సంఘ నాయకులు మునిరెడ్డి, ఓబులేశు, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతానికి వ్యక్తి మృతి



రైల్వేకోడూరు, మేజర్‌న్యూస్ : రైల్వే కోడూరు మండలంలోని బొజ్జవారి పల్లి గ్రామానికి చెందిన అరటి రైతు బుర్ర జనార్ధన్ అనే వ్యక్తి విద్యుత్ తీగలు తగులుకొని వ్యక్తి మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. ఇతనికి అరటి తోట మూడు ఎకరాలు ఉందని అయితే తెల్లవారు జామున పొలానికి నీరు వేయాలని ఉద్దేశంతో ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగలగానే అక్కడి కక్కడే మృతి చెందాడు. మృతుడికి ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు. కుటుంబ యజమాని మృతి చెందడంతో ఆ కుటుంబం కన్నీటి పర్యవంతమైంది.

# ఇదే స్ఫూర్తితో ప్రజలకు మెరుగైన సేవలందించండి

## హోంగార్డ్స్ కమాండెంట్ మహేష్ కుమార్



కడప క్రైం మేజర్‌న్యూస్: జూన్ 18: ఇటీవలి సార్వత్రిక ఎన్నికల్లో హోమ్ గార్డ్స్ సేవలు అభినందనీయమని రాయలసీమ హోమ్ గార్డ్స్ కమాం డెంట్ ఎం.మహేష్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం కడప సబ్ డివిజన్ పరిధిలో విధులు నిర్వర్తిస్తున్న హోంగార్డ్స్‌కు వెల్ఫేర్ మీటింగ్ స్థానిక ఉమేష్ చంద్ర కల్యాణ మండపంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాయల సీమ హోమ్ గార్డ్స్ కమాండెంట్ ఎం. మహేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తూ జిల్లా పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని హోంగార్డ్స్‌కు పిలుపుని చ్చారు.మెడికల్ బిల్స్ ను ప్రతి ఒక్క హోం గార్డ్ అవసరమైన పుడు అప్లై చేసుకోవలసినదిగా సూచించారు.హోంగార్డ్స్‌ల దైనందిన విధులు సవాళ్లతో కూడుకున్నవేనన్నారు. ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచిం చారు. ఆరోగ్యంగా ఉన్నపుడే సమర్ధవంతంగా విధులు నిర్వర్తించ డానికి వీల వుతుందన్నారు. విధుల్లో నైపుణ్యాన్ని బాగా మెరుగుప రుచుకోవాలని పలు మెళకువలు సూచించారు. డ్రిల్, కవాతు, ప్రముఖుల బందోబస్తు, ట్రాఫిక్ తది తర విధులు మరింత సమర్థవంతంగా ఎలా నిర్వహించ వచ్చో దిశానిర్ధేశం చేశారు. హోంగార్డ్స్ సంక్షేమంలో భాగంగా పలు చర్యలు తీసుకుంటున్నా మని కమాండెంట్ మహేష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ శ్రీశైల రెడ్డి, హోంగార్డ్స్ పాల్గొన్నారు



## NAME CHANGE

AVVARU SOWMYA W/o. A. SURENDRA D.No. 404, Sai Bhaskar Nest, Lake View Colony Road, Nijampet, Telangana State, and her name has been changed to AVVARU SOWMYA (New Name) Previously called as GANJI SOWMYA (old name)

## స్వాతి నక్షత్రం సందర్భంగా ప్రత్యేక పూజలు



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ : లక్ష్మి నరసింహ స్వామి వారి జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకుని మంగళవారం పట్టణంలోని వైఎంఆర్ కాలనీలోని శ్రీ అవధూత దత్త పీఠం వారి ఆధ్వర్యంలోని సత్యనారాయణ స్వామి దేవస్థానం లోని ఉపాలయంలో వున్న శ్రీ సుదర్శన యోగ నరసింహస్వామి వారికి, సినీ హబ్ సమీపంలో ఉన్న లక్ష్మి నర సింహ స్వామి వారి ఆలయంలో, మం డల పరిధిలోని నరసింహాపురం గ్రామం లో వున్న పురాతన, మహిమాన్విత నర సింహ స్వామి వారి ఆలయంలో స్వామి వారికి విశేషంగా గోక్షీర, పంచామృత అభిషేకాలు, ప్రత్యేక అలంకరణ, పూజలు, అర్చన, హారతులు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## స్వీపర్లకు పెండింగులో ఉన్న వేతనాలు సత్వరమే చెల్లించాలి

### డిఇఓ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ ధర్నా



మదనపల్లె,మేజర్ న్యూస్ : పీలేరు మండల పరిధిలోని ప్ర భుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న స్వీపర్లు (ఆయాలకు) పెండిం గులో ఉన్న ఏడు నెలల వేతనా లు తక్షణమే చెల్లించాలని ఏఐ టీయూసీ జిల్లా ప్రధాన కార్య దర్శి సాంబశివ,ఏఐటీయూసీ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి నరసింహులు డిమాండ్ చేశారు.ఆ మేరకు మంగళవారం జిల్లా డిఈఓ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం డిఈఓ శివప్రసాద్ రెడ్డికి వినతి పత్రం అంద జేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2023 సెప్టెంబర్,అక్టోబర్ రెండు నెలలుగా ఇంతవరకు వేతనాలు చెల్లించలేదని,2024 జనవరి నుంచి మేనెల పూర్తి అయిపోయినా వేతనాలు చెల్లించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.ఏడు నెలలుగా వేతనాలు రాకపోవడంతో కేవలం ఆరు వేల రూపాయల వేతనాలతో పనులు చేస్తున్న ఇచ్చే అరకొర వేతనాలు చెల్లించకపోవడంతో స్వీపర్లు కుటుంబ పోషణ ఇబ్బందిగా ఉంద న్నారు.ఒకవైపు నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోతుంటే మరోవైపు ఏళ్ల తరబడి వేతనాలు పెంచకపోవడంతో ఇచ్చే ఆరు వేల రూ పాయలు వేతనం ఏమాత్రం సరిపోలేదన్నారు.పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని,గుర్తింపు కార్డులు,యూనిఫాం ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కోటేశ్వరరావు,దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి సుదీర్ కుమార్,ఏఐటీయూసీ నాయకులు మురళి,యశోద,నాగరత్నమ్మ,సంధ్యా,నూర్జాన్,లక్ష్మి దేవి,నీలావతి,భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆదేశాలతో మరమ్మత్తులు



కమలాపురం మేజర్‌న్యూస్ : కమ లాపురం పట్టణంలో ఎక్కడ ఏ సమస్య వచ్చినా వెంటనే పట్టణ ప్రజలు జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఖాదర్ బాష దృష్టికి తీసుకెళ్లాలని కమలాపురం ఎమ్మెల్యే క్రిష్ణచ్చైతన్య రెడ్డి తెలిపారు. మంగళ వారం ఖాదర్ బాష మాట్లాడుతూ పట్టణంలో విద్యుత్ దీపాలు, కాలువ పూడికలు, మంచినీటి సరఫలాలలో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆయన కమీషనర్ దృష్టికి తీసుకెళ్లి వెం టనే మరమ్మత్తులు చేపట్టడం జరిగిం దని ఆయన అన్నారు. నగర కమీష నర్, వారి సిబ్బంది నిత్యం ప్రజలలో ఉండి ప్రజల సమస్యలను తెలుసుకొని ఎప్పటికప్పుడూ పరిష్కారం చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకు లు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో బీజేపీని ఏపీ ప్రజలు ఆదరించడం మార్పుకు నిదర్శనం

### బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్ర శివ నారాయణ

మదనపల్లె, మేజర్‌న్యూస్ : ఎన్నికల తర్వాత భారతీయ జనతా పార్టీ రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న సమీక్ష సమావేశాల్లో భాగంగా రాజంపేట పార్లమెంట్ సమీక్ష సమావేశం మంగళవారం మదనపల్లిలో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు జోనల్ ఇంచార్జ్ బిట్ర శివ నారాయణ మాట్లాడుతూ ఏపీలో భారతీయ జనతా పార్టీ యొక్క ఓటు బ్యాంకు ఎన్డీఏ కూటమిగా పోటీ చేయడం వలన విశేషంగా పెరిగిందని,అలాగే రాజంపేట పార్లమెంటు పరిధిలో కూడా దాదాపు 1,40,000 ఓట్లు గతంలో కంటే పెరగడం ఇవన్నీ కూడా నరేంద్ర మోడీ పరిపాలన విధానాన్ని వచ్చి అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలన అనుభవం,పవన్ కళ్యాణ్ నిజాయితీని స్వాగతిస్తూ ఓటు వేసినటువంటి ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.అలాగే ఇంతటి మార్పుకు కారణమైనటువంటి ప్రతి బిజెపి నాయకులకు,కార్యకర్తలకు అభినందనలు తెలియజేస్తున్నామన్నారు.ప్రజలు ఇచ్చిన తీర్పుని అనుసరించి సంస్థాగతంగా పార్టీ బలమైనందువలన రాబోయే స్థానిక ఎన్నికలకు అలాగే ప్రాంత అభివృద్ధి కోసం మరియు కార్యకర్తలు లబ్ధి పొందేటటువంటి విధంగా పార్టీ అండగా ఉంటుందని తెలియజేశారు.అనంతరం జిల్లా పార్టీ అధ్యక్షులు సాయి లోకేష్ మాట్లాడుతూ రాజంపేట పార్లమెంట్లో ప్రతి బూతులో విశేషమైన కృషి చేసినటువంటి బిజెపి నాయకులకు అలాగే మిత్రపక్షాలతో సమన్వయం చేసుకొని విశేషంగా ఓట్లు సంపాదించుకొని భారతీయ జనతా పార్టీని ముందుకు తీసుకొస్తున్నటువంటి ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తూ రాబోయే రోజుల్లో కార్యకర్తల యొక్క సమస్యల్ని పరిష్కరించి మరింతగా పార్టీని అభివృద్ధి పరచడానికి కృషి చేస్తామన్నారు.అసెంబ్లీ నియోజకవర్గాల వారి సమీక్ష



సమావేశాలు నిర్వహించి కార్యకర్తల అభిప్రాయాల్ని సేకరించారు.ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ చంద్రమౌళి,నంద్యాల పార్లమెంట్ ఇంచార్జ్ పోతుగుంట రమేష్ నాయుడు,స్టేట్ కో-ఆపరేటివ్ సెల్ కన్వీనర్ గోపాల్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శులు ఆకుల కృష్ణమూర్తి,కృష్ణ యాదవ్,ఆనంద గజపతిరాజు,మోర్చాల పదాధికారులు ఓసూరి కిరణ్ కుమార్,షబ్బీర్ అహ్మద్,బాల జ్యోతి,అసెంబ్లీ కన్వీనర్లు భగవాన్,పచ్చిపాల వసంత కుమార్,పట్టణ అధ్యక్షులు బర్నేపల్లి రవికుమార్,బండి ఆనంద్,జర్మన్ రాజు,మాకినేని వేణుగోపాల్,పూల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# హామీలు నిలబెట్టుకున్న అధినేత సీఎం చంద్రబాబు

### దాసరిపల్లి జయచంద్ర రెడ్డి..

ములకలచెరువు, మేజర్‌న్యూస్: ములకలచెరువు టిడిపి కార్యాలయంలో మంగళవారం తంబళ్లపల్లి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి విలేకరులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీల అమలుపై 'తొలి సంతకాల'తో చంద్రబాబు నాయుడు పాలన ప్రారంభమైంది.

**తొలి సంతకం మెగా డీఎస్సీపైనే:-**

భావితరాలకు మెరుగైన భవిష్యత్ కోసం పటిష్టమైన విద్యా వ్యవస్థలో భాగంగా ఉపాధ్యాయ నియమకాలకు తెలుగుదేశం ప్రభుత్వం శ్రీకారం చుట్టిం ది.అందులో భాగంగా ఏకంగా 16,347 ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ చేసేలా 'మెగా డీఎస్సీ'ని ప్రకటిస్తూ మొదటి సంతకం ఆ ఫైలుపైనే చేశారు.గత తెలుగు దేశం ప్రభుత్వంలో 2016లో 8,926 పోస్టులు, 2018లో 7,902 పోస్టులు మొత్తం 16,828 డిస్సీలు పోస్టులు ప్రకటించగా నేడు ఒకే సారి ఇన్ని పోస్టులు ప్రకటించడంతో నిరుద్యోగుల్లో ఆనందం వెల్లివిరిసింది. ఏటా డీస్సీ, జాబ్ క్యాలెండర్ ఇస్తామని హామీనిచ్చిన జగన్ రెడ్డి ఒక్క పోస్టు, ఒక్క క్యాలెండర్ ఇవ్వ కుండా నిరుద్యోగులు, యువతను మోసగించారు.

**రెండో సంతకం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు:-**

నల్ల భూహక్కు చట్టాన్ని అక్టోబర్ 31, 2023 అమలు చేస్తున్నట్లు జీవో నెం.512ను జగన్ రెడ్డి ప్రభుత్వం జారీ చేసింది.సెప్టెంబర్ 2022 గెజిట్లో, టైటిల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్గా అయినా అంటే 'ప్రభుత్వ అధికారి' అని ఉంటే, అక్టోబర్ 2023లో గెజిట్ సవరించి, అంటే 'ఏ వ్యక్తి అయినా' గా ఎవరికీ తెలి యకుండా గుట్టుచప్పుడు కాకుండా మార్చేశారు.అప్రజాస్వామికంగా తీసుకొచ్చి న ల్యాండ్ టైటిలింగ్ యాక్టును అధికారంలోకి వచ్చిన వెంటనే రద్దు చేస్తామని ఎన్నికల ప్రచారంలో భాగంగా చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు.ఇచ్చిన హామీ మేరకు రెండో సంతకాన్ని ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపై చేశారు.

**మూడో సంతకం పేదల పింఛను రూ.4 వేలు:**

పేదల పింఛన్ మొత్తాన్ని రూ.3వేల నుంచి ఒకేసారి రూ.4వేలకు పెంచారు. 2019లోనే చంద్రబాబు నాయుడు పింఛను రూ.2వేలు చేశారు. దీనిని 3వేలకు పెంచుతామని చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్... 'విడతల వారీ' పాట పాడారు. చంద్రబాబు నాయుడు ఇప్పుడు ఒకే విడతలో రూ. వెయ్యి పెంచి 66లక్షల మందికి లబ్ధి చేకూరుతుంది.మేం అధికారంలోకి వస్తే ఏప్రిల్ నుంచే పెరిగిన పింఛను అమలుచేస్తామని... ఈ మొత్తాన్ని కూడా కలిపి జూలైలో రూ.7వేలు ఇస్తామని హామీనిచ్చారు. జూలైలో ఈ 3నెలల బకాయి 3వేలు, పెరిగిన పింఛను రూ.4వేలు కలిపి మొత్తం 7వేలు అందించేందుకు మూడో సంతకం చేయడంతో వృద్ధుల్లో బోసినవ్వులు విరబూశాయి. అలాగే దివ్యాంగుల పింఛను రూ.4వేల నుంచి 6 వేలకు పెంచుతున్నాం. వారి కి బకాయిలతో కలిపి జూలైలో రూ.12 వేలు అందుతుంది.



**నాల్గోవ సంతకం నైపుణ్య గణన:**

రాష్ట్రంలో 310 ఇంజినీరింగ్ కళాశాలలు, 1400 డిగ్రీ కళాశాలలు, 267 పాలిటెక్నిక్లు, 516 ఐటీఐలు ఉన్నాయి.వీటి నుంచి ఏటా 4.4 లక్షల మంది విద్యార్థులు బయటకు వస్తున్నా సరైన నైపుణ్యాలు లేక చాలా మంది నిరుద్యోగులుగానే మిగులుతున్నారు.వీరిలో ఎలాంటి నైపుణ్యాలు ఉన్నాయి? పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఎలాంటి నైపుణ్యాలు అవసరమో నైపుణ్య గణన గుర్తిస్తుంది.పోటీకి అనుగుణంగా ఉపాధి, ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకునేలా యువతకు శిక్షణ ఇచ్చేందుకు అవసరమైన సిఫార్సులు చేస్తుంది.నిర్మాణ, ఉత్పత్తి, సేవా రంగాలకు సంబంధించి యువతలో ఏ మేరకు నైపుణ్యాలు ఉన్నాయో గుర్తిస్తారు.పరిశ్రమల అవసరాలు, యువతకు మధ్య ఉన్న నైపుణ్య అంతరాన్ని గుర్తించి, అందుకు అనుగుణంగా శిక్షణ ఇచ్చే కార్యక్రమానికి సీఎం చంద్రబాబు నాయుడు నాల్గోవ సంతకం పెట్టి యువతకు మెరుగైన బాట వేశారు.

**ఐదో సంతకం 'అన్న' క్యాంటీన్ల పునరుద్ధరణ:-**

జగన్ రాగానే మూసేసిన 'అన్న క్యాంటీన్ల'ను పునరుద్ధరిస్తూ చంద్రబాబు నాయుడు ఐదో సంతకం చేశారు.2014లో అధికారంలోకి వచ్చిన టీడీపీ ప్రభుత్వం అన్న క్యాంటీన్ల ద్వారా భోజనం, అల్పాహారాన్ని రూ.5కే అందిం చింది.పేదలు, కూలీలతోపాటు వివిధ పనులపై పట్టణాలకు వచ్చే ప్రజలకు నాణ్యమైన, రుచికరమైన ఆహారాన్ని అందించారు.టీడీపీ ప్రభుత్వానికి బ్రాండ్గా నిలిచిన అన్న క్యాంటీన్లను జగన్ రెడ్డి మూసి వేయించారు. అన్న క్యాంటీన్లు ప్రారంభించి దశలవారీగా మిగిలిన వాటిని అందుబాటులోకి తేవాలని సీఎం చంద్రబాబు నాయుడు ఉత్తర్వులు విడుదల చేశారని తంబళ్లపల్లి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి విలేకరుల సమావేశంలో తెలిపారు.

# ఆగని అక్రమ మైనింగ్ రవాణా

## మండలంలో పెట్రేగుతున్న మాఫియా ... పట్టించుకోని అధికార యంత్రాంగం





ఖాజీపేట మేజర్ న్యూస్: ప్రభుత్వాలు మారినా అక్రమార్కుల పనితీరులో మార్పు రావడం లేదు. ఇష్టానుసారంగా ఇసుక, గ్రావెల్, మట్టి అక్రమంగా తరలిస్తూ కోట్లకు పడగలెత్తుతున్నారు. అధికారుల కళ్ల ముందే ఈ తతంగం జరుగుతున్నా.. పట్టించుకున్న దాఖలాలు కనిపించడం లేదు. ఖాజీపేట మండల పరిధిలో గత ప్రభుత్వంలో సిండికేట్ గా ఏర్పడిన కొంతమంది వైకాపా నాయకులు అక్రమ మైనింగ్ రవాణాకు పాల్పడుతూ.. దానిని ఇప్పటికీ కొనసాగిస్తున్నారు. నిత్యం వందలాది ట్రాక్టర్లు, టిప్పర్లు గ్రావెల్, ఇసుక, మట్టిని అక్రమంగా రవాణా చేస్తున్నాయి. అయినా అధికారులు ఏమీ పట్టనట్టు వ్యవహరించడం పట్ల తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గత ప్రభుత్వ హయాంలో అక్రమాలకు తెరలేపిన సిండికేట్ మాఫియా ప్రస్తుతం ప్రభుత్వం మారినా వారి తీరు మార్చుకోలేదు. అక్రమార్కుల తీరుతో పాటు అధికారుల తీరు సైతం మారకపోవడం వివాదాలకు దారితీస్తోంది.

మండల పరిధిలోని ఏటూరు, కొమ్మలూరు, త్రిపురవరం ప్రాంతాల నుంచి ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా కొనసాగుతుంది. ఇక్కడి నుంచి ప్రతిరోజూ తెల్లవారుజామున పదుల సంఖ్యలో ట్రాక్టర్లు ఖాజీపేట, రావులపల్లె, పిచ్చిపాటి పల్లెల మీదుగా వెళుతున్నాయి. మరోవైపు మండల పరిధిలోని ఆంజనేయ కొట్టాలు, కన్నెలవాగు, చెముళ్లపల్లె. పుల్లూరు, చెన్నముక్కపల్లె, రావులపల్లె చెరువుల నుంచి మట్టి ఆక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతుంది. ఇక గ్రావెల్ అక్రమ రవాణా కూడా నాగసానిపల్లె గుట్టల నుంచి అక్రమంగా తరలుతోంది. గ్రావెల్ తరలించే ముఠా ఆయా ప్రాంతాల్లోని వ్యక్తుల స్థలాల్లో గుంతలు పూడ్చేపనిని లక్షలకు మాట్లాడుకుంటూ.. అందుకు అవసరమైన గ్రావెల్ ను టిప్పర్ల ద్వారా యథేచ్ఛగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అక్రమార్కులు ఒక్కో ట్రిప్పు గ్రావెల్ రూ.10వేలు, ఇసుక రూ.5 వేలు, మట్టిని రూ.2 వేల వరకు అమ్ముకుంటూ అందిన కాడికి దోచుకుంటున్నారు. అక్రమార్కుల చేతల్లో పడి చెరువులు, కొండలు, గుట్టలు గుల్లవుతున్నాయి. మండల పరిధిలో అక్రమ మైనింగ్ వ్యవహారం పెద్ద ఎత్తున జరుగుతున్నా.. అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. అక్రమార్కుల నుంచి పెద్ద ఎత్తున వసూళ్లకు పాల్పడుతూ.. తనిఖీలు చేయకుండా వారికి సహకరిస్తున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న మైనింగ్ అక్రమ రవాణా పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంది.

# శ్రీ సోమేశ్వర స్వామి ఆలయానికి రూ. 8.8 లక్షల ఆదాయం



రాజుపాళెం, మేజర్ న్యూస్: టంగుటూరు గ్రామంలోని పురాతన శ్రీ సోమేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన భూములను మంగళవారం కౌలుకు బహిరంగ వేలం నిర్వహించారు ఆలయంలో నిర్వహించిన ఈ వేలం పాటలో దేవస్థానానికి రూ.8 లక్షల8 వేలు ఆదాయం చెకురుంది. దేవాదాయ శాఖ అధికారులు178.59 ఎకరాల భూమికి గాను ఒక ఏడాది పాటు కౌలుకు వేలం జరిపారు. దేవదాయ శాఖ పర్యవేక్షణ అధికారి ఆర్. నరసింహ సింగ్ ఆలయ కార్యనిర్వణ అధికారి కె. రామచంద్ర చార్యులు ఆధ్వర్యంలో భూముల కౌలు బహిరంగ వేలం నిర్వహించారు ఈ వేలం పాటలో 52 మంది పాటదారులు పాల్గొనగా సన్న చిన్న రైతులు సుమారుగా 40 మంది హెచ్చు పాట పాడి ఈ భూములను కౌలుకు దక్కించుకున్నారు ఈ కార్యక్రమంలో అర్చకులు ఆలయ సిబ్బంది పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు

# కరెంట్ షాక్‌తో గాయపడిన మహిళ



మదనపల్లె క్రైమ్ మేజర్ న్యూస్ : కరెంటు షాక్ కొట్టి మదనపల్లె బయారెడ్డి కాలని మహిళ కవిత (30) తీవ్రంగా గాయపడినట్లు మంగళవారం తాలూక పోలీసులు తెలిపారు. వారి వివరాల మేరకు మండలంలోని కోళ్లబైలు పంచాయతీ, బయారెడ్డి కాలనీలో ఉంటున్న హరి కృష్ణ భార్య కవిత సోమ వారం రాత్రి జోరుగా వర్షం కురుస్తుం డడంతో లైట్లు వేయడానికి వెళ్లి స్విచ్ ఆన్ చేసింది. దీంతో ఆమెకు కరెంటు షాక్ కొట్టి తీవ్రంగా గాయపడగా, బాధితురాలని కుటుంబీకులు జిల్లా ఆస్పత్రికి తరలించి ప్రథమ చికిత్స చేయించారు. పరిస్థితి విషమంగా ఉందని డాక్టర్లు చెప్పడంతో అక్కడి నుంచి రుయాకు తీసుకెళ్లారని పోలీసులు తెలిపారు.

# చెన్నూరులో కుండపోత వర్షం

## లోతట్టు ప్రాంతాలు జలమయం





చెన్నూరు, మేజర్‌న్యూస్ మం డుతున్న ఎండలు, ఉక్క పోతతో అల్లాడుతున్న ప్రజలకు సోమ వారం రాత్రి కురిసిన భారీ కుం డపోత వానతో ప్రజలకు ఉపశ మనం లభించింది. గత కొద్ది రోజులుగా వర్షాలు కురువక మం డు టెండలలో ప్రజలు తీవ్ర ఇబ్బం దులకు లోనయ్యారు. సోమవారం అర్ధ రాత్రి నుండి ఉదయం 6 గం టల వరకు ఉరుములు, మెరుపులతో కూడిన 111.6 మీ మీ భారీ కుండ పోత వాన ఏకధా టిగా కురిసింది. దీంతో పంట పొలాల్లో సంపూర్ణంగా నీరు చేరింది. మండలంలోని పలు లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు రోడ్డు పై నిలిచి ప్రజలు ఇబ్బందులు పడ్డారు. మండుటెండలలో ఉపాధి,ఇతర పనులు చేస్తున్న రైతులకు కాస్త ఉపశమనం కలిగింది.

# ప్రభుత్వ శాఖలలో సేవలను విస్తృతం చేయాలి

మొదటిపేజీ తరువాయి

పెంచాలన్నారు. జిల్లాలో అవసరమైన కుటుంబాలకు ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ పనులను తప్పనిసరిగా కల్పించాలి. గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే కె.వి పల్లి, పీలేరు, వాయల్పాడు, మదనపల్లి, నిమ్మనపల్లి, తంబళ్లపల్లి, గాలివీడు తదితర కొన్ని మండలాలలో ప్రగతి చాలా తక్కువగా ఉంది. అన్ని మండలాలలో ఎంపీడీవోలు ఉపాధి హామీ పనులు జరిగే ప్రాంతాలను తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో సందర్శించి లేబర్ బడ్జెట్ జనరేషన్ ను మెరుగుపరచాలని సూచించారు. ఉపాధి హామీలో ఉద్యానవన పనులకు సంబంధించి నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలి. దాదాపుగా 15, 20 రోజుల నుంచి వర్షం వస్తున్నందున ఇది సరైన సమయం. హార్టికల్చర్ ప్లాంటేషన్స్ కొరకు మండల స్థాయిలో తీర్మానాలు చేసి పనులకు సంబంధించి మంజూరు ఉత్తర్వులు పొందాలన్నారు. జిల్లాలో గ్రామీణ నీటి సరఫరా శాఖ ద్వారా జల్జీవన్ మిషన్ కింద గుర్తించిన అవసరమైన పనులను వెంటనే ప్రారంభించాలన్నారు. మండలస్థాయిలో జల్ జీవన్ మిషన్ పనులకు సంబంధించిన డేటాను సిద్ధంగా ఉంచుకోవాలి. ఎంపీడీవో, ఆర్డబ్ల్యూఎస్ ఏఈలు క్షేత్రస్థాయిలో పరిశీలించి చేపట్టాల్సిన నీటి సంరక్షణ చర్యలను విస్తృతం చేయాలన్నారు. స్పందన కార్యక్రమాన్ని ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థగా మార్చినందున ఆన్లైన్‌పోర్టల్‌లో ఇప్పటికే నమోదైన ప్రజల సమస్యల దరఖాస్తులను వెంటనే పరిశీలించి పరిష్కార చర్యలను తీసుకోవాలన్నారు. వెబ్ ల్యాండ్‌లో ల్యాండ్ కన్వర్జేషన్ అంశాలపై దృష్టి పెట్టాలని. అలాగే వివిధ అభివృద్ధి పథకాలకు సంబంధించిన భూసేకరణలలో ఏ ప్రాజెక్టులు ఉన్నాయి, ఇప్పటివరకు సాధించిన ప్రగతి, ఇంకను సాధించాల్సిన లక్ష్యం, కోర్టు కేసుల పెండింగ్ తదితరాలలో క్షుణ్ణంగా అవ గాహన కలిగి ఉండాలని చెప్పారు. నూతన ప్రభుత్వం ఏర్పడినందున ప్రజా పం పిణీ వ్యవస్థ ద్వారా ప్రభుత్వం జారీ చేసే మార్గదర్శకాల మేరకు ప్రజలకు వివరించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

సూర్య
www.SURYAA.com

గత 17 సంవత్సరాల నుంచి దిగ్విజంగా నడుపబడుతన్న
సూర్య దినపత్రికకు విలేకరులు కావలెను

కడప జిల్లా - కలెక్టరేట్, ఎర్రముక్కపల్లి, రిమ్స్, అగ్రికల్చర్, కడప క్రైం, దువ్వూరు, ప్రొద్దుటూరు రూరల్, ప్రొద్దుటూరు క్రైం, ఖాజీపేట మైలవరం, పెద్దముడియం, జమ్మలమడుగు టౌన్, పులివెందుల రూరల్, సింహాద్రిపురం, తొండూరు, లింగాల, వేముల, చక్రాయపేట, వీరపునాయునిపల్లె, వల్లూరు.

అన్నమయ్య జిల్లా - తంబళ్ళపల్లి - పిటిఎం, మదనపల్లె క్రైం, రాజంపేట, పెనగలూరు. గాలివీడు

సంప్రదించాల్సిన నెంబర్లు :
9177345622, 9491490468